ప్రజాశక్తి
ఆదివారం 11 డిసెంబర్ 2022 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రొంపిచర్ల మండలంలో రోడ్డుమీద ఆరబోసిన ధాన్యంపై పట్టా కప్పుతున్న రైతులు

కుండపోతగా వర్షం

'మాండోస్' తీరం దాటిన తరువాత జిల్లాపై ప్రభావం

ఆందోళనలో రైతులు - తగ్గని చలిగాలులు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళా ఖాతంలో ఏర్పడిన 'మాండౌస్' తుపాను తీరం దాటిన తరువాత జిల్లాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వాయుగుండంగా కొనసాగడం వల్ల జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం తెల్లవారుజాము నుంచి రాత్రి 10 గంటల వరకు వేర్వేరు ప్రాంతాల్లో వర్షం కురిసింది. గుంటూరులో శనివారం రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు భారీ వర్షం కురవడంతో రహదారులపై వర్షం నీరు ఏరులై పారింది. తుపాను తీరం దాటక ముందు జల్లులతో కూడిన ఒక మోస్తరువర్షం కురవగా తీరం దాటిన తరువాత మాత్రం కొన్ని మండలాల్లో భారీ వర్షం కురిసింది. ప్రధానంగా డెల్టా ప్రాంతంలో వర్షం ఎక్కువగా కురవగా పల్నాడులో ఒక మోస్తరుగా కురిసింది. తుపాను ప్రభావం వల్ల వివిధ ప్రాంతాల్లో చలి గాలులు కొనసాగుతున్నాయి. వర్షం వల్ల చలి మరింత పెరిగింది. మరోవైపు వర్షాలతో రైతులు అల్లాడుతున్నారు. చేతికి అందివచ్చిన పంటలు తడిసిపోయి ఎందుకు పనికి రాకుండా పోతాయని ఆందోళన చెందుతున్నారు. డెల్టాలో వరి సాగు చేసిన వారికి కంటిపై కునుకు కరువైంది. కోసి కుప్పలు వేసిన వారు హమ్మయ్య అనుకుంటుండగా యంత్రాలతో నూర్పిడి చేసిన వారు వ్యాపారులకు అయినకాడికి అమ్ముకుంటున్నారు. జిల్లాలోని గుంటూరు, తెనాలి, మంగళగిరి, మేడికొండూరు, ఫిరంగిపురం, పెదకాకాని, కాకుమాను, పత్తిపాడు తదితర ప్రాంతాల్లో భారీవర్షం నమోదు అయింది. మెట్ట ప్రాంతంలో తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి తడిసి నేలరాలుతోందని రైతులుచెబుతున్నారు. కాయ, పూత,గూడ తడిసిదెబ్బతింటున్నాయి. మిర్చి కోతలకు సిద్ధం అవుతున్న తరుణంలోభారీ వర్షాలు కురవడం రైతులను కలవరపాటుకు గురిచేస్తుంది. మిర్చి కోసి కల్లాల్లో ఆరబెట్టుకోవాల్సి ఉండగా ఇంత ఎండ తీవ్రత లేకపోవడం, పగటి సమయంలో కూడా ఆశాశం మేఘావృత్తం అయి ఉండటంతో మిర్చి రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ, పత్తిపాడు, గురజాల, చిలకలూరిపేట తదితర

2లో

దుగ్గిరాలలో కల్లంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు

ధాన్యం ధర తగ్గించిన వ్యాపారులు

అయినకాడికి అమ్ముకుంటున్న రైతులు

▶ 2లో

మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

బ్యాంకుల ప్రైవేటీకరణను తిప్పికొట్టాలి

- రూరల్ బ్యాంకుల ఉద్యోగుల సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వరంగ బ్యాంకుల పరిరక్షణకు, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో మహిళా ఉద్యోగులూ ముందుపీఠిన నిలవాలని ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల ఉద్యోగుల సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఎపి, తెలంగాణ మహిళా ఉద్యోగుల రాష్ట్ర కన్వెన్షన్ శనివారం స్థానిక ఎన్‌జిఒ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బ్యాంకులకు, గ్రామీణ బ్యాంకులకు వ్యత్యాసాలు లేని సర్వీసు రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం జాతీయ బ్యాంకులతోపాటు, రూరల్ బ్యాంకులను కూడా ప్రైవేటుపరం చేయాలని భావించటం అత్యంత దారుణమన్నారు. బ్యాంకింగ్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల రికవరీలో విలువలు తగ్గిపోతాయని, ఆత్మహత్యలు పెరుగుతాయన్నారు. రికవరీ కోసం రుణగ్రహీతల అవయవాలు కూడా తీసుకుంటున్న సంఘటనలు అనేకం చూస్తున్నామన్నారు. ఈనేపథ్యంలో మహిళా ఉద్యోగులు వృత్తి, కుటుంబ బాధ్యతలతోపాటు సామాజిక కార్యక్రమాల్లోనూ పాల్గొనాలన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న తరుణంలో ఉద్యోగుల జీవితంలో యూనియన్ ఒక భాగంగా సాగాలన్నారు. కార్మిక వర్గాన్ని కులం, మతం పేరుతో విచ్ఛిన్నం చేయటానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉంటూ హక్కులు సాధించుకోవా లన్నారు. సవరించిన సర్వీసు రూల్స్ 2018 వరకూ విధుల్లో ఉన్న వారికి

2లో

పల్నాడు జిల్లాలో ర్యాలీ నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు ▶ 6లో

సిపిఎస్ ఉద్యోగుల ఇంటికి యుటిఎఫ్

సిఎం హామీ నెరవేర్చకుంటే ఆందోళన ఉధృతం

యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్

నరసరావుపేట మండలం పాలపాడులో నీట మునిగిన కాకర పంట

నష్టాల బాట..

▶ 4లో

కూరగాయల రైతుల ఆవేదన - పడిపోయిన బెండ, దొండ, కాకర దిగుబడి

సరైన ధర దక్కడం లేదంటున్న రైతులు - నాణ్యత లేదంటున్న కమీషన్ ఏజెంట్లు

స్కూల్ ఎదుట బైఠాయించి నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సెలవు రోజునా తరగతులు

గుంటూరులో నారాయణ స్కూల్ ఎదుట

ఎస్ఎఫ్ఐ బైఠాయింపు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యా సంస్థలకు సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించటాన్ని నిరశిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన చేపట్టారు. రెండో శనివారం తరగతులు నిర్వహిస్తున్న స్థానిక అమరావతి రోడ్డులోని నారాయణ స్కూల్ ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు రూపస్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థలకు రెండో శనివారం సెలవు ప్రకటిస్తే కొన్ని పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోవట్లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ ఆహ్వానము
కామ్రేడ్ నిమ్మగడ్డ రామ్మోహనరావు విజ్ఞానకేంద్రం

కామ్రేడ్ నిమ్మగడ్డ రామ్మోహనరావు విజ్ఞాన కేంద్రం
ది.11-12-2022 ఆదివారం ఉదయం 10-30 గం.లకు
ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం.
ప్రారంభకులు : కామ్రేడ్ వి.శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి
సభాధ్యక్షులు : కామ్రేడ్ మొసలి జ్యోతిబసు, సిపిఎం మండల కార్యదర్శి
విశిష్ట అతిథులు :
కామ్రేడ్ పాశం రామారావు, సిపిఎం గుంటూరుజిల్లా కార్యదర్శి
కామ్రేడ్ కె.ఎస్.లక్ష్మణరావు, శాసనమండలి సభ్యులు
కామ్రేడ్ ఈమని అప్పారావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
కామ్రేడ్ మొసలి పకీరయ్య, సిపిఎం సీనియర్ నాయకులు
మరియు సిపిఎం ఆత్మకూరు గ్రామశాఖలు

ధాన్యం ధర తగ్గించిన రైతులు

అయినకాడికి అమ్ముకుంటున్న రైతులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మాండూస్ తుపాను ప్రభావం అంతగా లేకపోయినప్పటికీ వ్యాపారస్తులకు ఈ తుపాను వరంగా మారింది. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు నష్టం మిగిల్చింది. తుపాన్ ప్రభావంతో శుక్రవారం డెల్టాలో చెదురు ముదురు వర్షాలు పడ్డాయి. శనివారం ఆకాశం మేఘావతంగా మారింది. ధాన్యం వ్యాపారస్తులకు ఈ తుపాను కాసుల వర్షం కురిపించింది. ఒక్కరోజులోనే బస్తా ధాన్యం ధర రూ.100 నుండి రూ.120 కు తగ్గించేశారు. నూర్పిడి చేసిన రైతులు వాతావరణ పరిస్థితులను చూసి వ్యాపారస్తులు అడిగిన ధరకు కల్లాల్లో తెగ నమ్ముకున్నారు. ఆరబెట్టుకునే అవకాశం లేక, భారీ వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోతుందనే భయం రైతులను వెంటాడింది. దీనిని బలహీనత తీసుకున్న వ్యాపారులు ధర తగ్గించేశారు. గత సంవత్సరం ఖరీఫ్‌లో బస్తా రూ.వెయ్యికి కొనుగోలు చేసిన వ్యాపారస్తులు ఈ సంవత్సరం ఖరీఫ్ ప్రారంభంలో కొంత మంది రైతుల నుంచి రూ. 1300 వరకు కొనుగోలు చేయడం ప్రారంభించారు. రైతులు కొంత సంతృప్తి చెందారు. అయితే ఆకస్మికంగా తుపాను ముంచుకు కావడంతో దీన్ని ఆసరాగా తీసుకొని వ్యాపారస్తులు ఒక్కరోజులోనే ధరలు తగ్గించి వేశారు. మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు ఒక్క బస్తా కాదు కదా ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదు. క్వింటా సాధారణ రకం రూ.2040కి, ఏ గ్రేడు రూ.2060 కి కొనుగోలు చేయాలి. 75 కేజీల బస్తా రూ.1570 కొనుగోలు చేయాలి. ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారస్తులు రూ.1250 కొనుగోలు చేస్తున్నారు. దీనివలన ఒక్క రైతు సగటున బస్తాకు రూ.300కి పైగా నష్టపోతున్నారు. తేమ శాతం ప్రధాన సమస్యగా మారింది.

బ్యాంకుల ప్రైవేటీకరణను తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

వర్తింప చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకు ఛైర్మన్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ తమ బ్యాంకు మహిళా ఉద్యోగులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రానున్న రోజుల్లోనూ వారి సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బ్యాంకు ఛైర్మన్ వై.శోభా, సిజిజిబి జనరల్ మేనేజర్ బి.వి.రమణరావు, సిజిజిబి అధికారుల సంఘం మహిళా ప్రతినిధి నియామతున్నీసా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎండి మజీద్, వర్కింగ్‌ప్రెసిడెంట్ కె.కోటేశ్వరరావు, ట్రెజరర్ డి.పాపయ్య ప్రసంగించారు.

వక్తలను సత్కరిస్తున్న నిర్వాహక బృందం

ఎన్‌టిఆర్ హిట్స్, రికార్డ్స్‌పై సమీక్ష

ప్రజాశక్తి-తెనాలి

ఎన్‌టిఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో 'ఎన్టీఆర్ సినిమా హిట్స్ అండ్ రికార్డ్స్' అంశంపై సమీక్ష జరిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సమీక్షలో పిటి అవధాని, శరణు శేషగిరిరావు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ పౌరాణికం, సాంఘీకం అనే తేడా లేకుండా అన్ని పాత్రల్లో నటించారని, ఆయన నటనకు ఆయనే సాటి అని కొనియాడారు. దానవీరసూరకర్ణ వంటి బహుపాత్రాభినయం ఎన్టీఆర్‌కే సొంతమన్నారు. కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా రంగస్థల కళాకారుడు ఎం.నందకుమార్‌తో పాటు వక్తలను సత్కరించారు కార్యక్రమానికి సంధాన కర్తగా అలపర్తి వెంకటేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో బొమ్మిశెట్టి లక్ష్మీకుమారి, నంబూరి లక్ష్మిఅలేఖ్య, బొంత ధనలక్ష్మి, ఎం.దుర్గాశిరీష, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎం.రాఘవరావు పాల్గొన్నారు.

కడుపులో నీటి గడ్డల నుంచి విముక్తి

కోత, కుట్టు లేకుండా శస్త్రచికిత్సలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

వివరాలు వెల్లడిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి

ప్యాన్ క్రియా టైటిస్ వాపు తో దీర్ఘ కాలికంగా బాధపడుతున్న ఇరువురు రోగులకు ఏ కోత కుట్టు లేకుండ చికిత్సలు అందించి ప్రభుత్వ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలాజీ వైద్యులు విముక్తి కల్గించారు. తక్కువ సమయంలో వైద్యం అందించి చికిత్స చేసిన వైద్య విభాగాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అభినందించారు. బాపట్ల జిల్లా సంతమాగులురు మండలం ఏల్చూరుకు

చెందిన జూటురి నరసింహారావు (45) కడుపు నొప్పితో గత మంగళవారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మెడిసిన్ విభాగం లో చేరారు. రోగికి పరీక్షలు చేసినప్పుడు ప్యాన్ క్రియా టైట్స్ వాపు ఉండి పెద్ద నీటి గడ్డ ఉందని వైద్యులు గుర్తించారు. మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల పొట్టలో పెద్ద నీటి గడ్డలు ఏర్పడుతుంటాయి. వీటిని తొలగించడం కోసం గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి బదిలీ చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాదిపతి డాక్టర్ జగన్ మోహన్, సహాయ విభాగధిపతి డాక్టర్ నాగుర్ బాషా, డాక్టర్ శివరామకష్ణ లు

రోగికి ఎండోస్కోపిక్ సోనోగ్రాఫి సాయం తో రోగికి మత్తు ఇచ్చి పొట్టలో రక్త నాళాలు నుంచి రక్తస్రావం జరగకుండా స్టంట్ వేసి నీటి గడ్డల ను తీసి వేశారు. కేవలం రోగికి 15 నిమిషాల్లోనే స్టంట్ వేసి రోగి ప్రాణాలను కాపాడి శనివారం డిశ్చార్జ్ చేసారు. అలాగే కృష్ణా జిల్లా మచిలీపట్నం కు చెందిన 19 సంవత్సరాల రోగి దీర్ఘకాలికంగా ప్యాన్ క్రియా టైటిస్ నొప్పి తో బాధ పడుతుంది. గత మంగళవారం ఆసుపత్రి లో చేరగా బుధవారం చికిత్స చేశారు. ఆ రోగికి కుడా ఎండో స్కోపిక్ ఆల్ట్రా సౌండ్ సోనో గ్రాఫి పరికరం ద్వారా ఇంజక్షన్ చేసి కేవలం పది నిమిషాల్లో నొప్పి నుంచి ఆమె ను విముక్తి కలిగించి శనివారం డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్బంగా రోగులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు రోగులకు చేస్తున్న సేవలను కొనియాడారు. చికిత్స లో మత్తు వైద్యులు డాక్టర్ పావని కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆసుపత్రి కి కొట్లాది రూపాయల విలువ గల వైద్య పరికరాలు అందిస్తుండటం తో రోగులకు వైద్యం అందిస్తున్నామని డాక్టర్ నాగూర్ బాషా అన్నారు. రోగులకు కోత కుట్టు లేకుండా ఎండోస్కోపి పరికరం ద్వారా విజయవంతం గా చికిత్స చేసామని ఆయన చెప్పారు. ఇలాంటి వైద్యం ప్రైవేట్ ఆసుపత్రి లో లక్షన్నార వరకు ఉండవచ్చని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి కి ఆరోగ్య శ్రీ ద్వారా ఖరీదైన వైద్య పరికరాలు వచ్చాయని ఆమె చెప్పారు. ఈ పరికరాలు ఉండటం వల్ల గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు అద్భుతం గా సేవలు అందించారని డాక్టర్ ప్రభావతి అన్నారు. వైద్య బందానికి ఆమె అభినందనలు తెలిపారు.

హిందూ కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-గుంటూరు

జస్టిస్ కృష్ణమోహన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

స్థానిక హిందూ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఉత్సాహంగా, సందడిగా జరిగింది. 1950 నుండి వివిధ సంవత్సరాలలో చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించిన సుమారు 300 పూర్వ విద్యార్థులు కలుసుకొని కళాశాలతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పూర్వ విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.హిందూ కళాశాల పూర్వ విద్యార్థి, హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హిందూ కళాశాల అధ్యాపకులు తన ఉన్నతికి ఎంతో దోహదపడ్డారని, క్రమశిక్షణతో కూడుకున్న విద్య వలన విద్యార్థులు మంచి అవకాశాలు పొందగలరని జస్టిస్ కృష్ణమోహన్ అన్నారు. నిర్వాహకులు, విశ్రాంత అధ్యాపకులు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, డాక్టర్ ఎల్.జనార్ధన్‌రావు, జి.బుచ్చయ్యలను సన్మానించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ 1935లో సర్వేపల్లి రాధాకృష్ణన్‌చే ప్రారంబించబడిన హిందూ కాలేజి ఎంతో విలువలతో కూడు కొని ఉన్నదని, గత 83 ఏళు _గా ఎంతో మంది విద్యార్థులు ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందారని, ఇటువంటి కళాశాలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిదని తెలిపారు. కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి కళాశాలలో ప్రారంభింపబడిన నూతన కోర్సుల గురించి, భవిష్యత్తు ప్రణాళికల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.ఎం.ప్రసాద్, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు మాజేటి సోమ శేఖర్, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వై.గౌరీ శంకర్, కెవిఎస్ దుర్గా ప్రసాద్, ఎస్.సత్యనారాయణ ప్రసంగించారు.

పరీక్షకు హాజరైన అభ్యర్థులతో ఫౌండేషన్ ప్రతినిధులు

పోలీసు ఉద్యోగాల ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్స్, ఉద్యోగాల భర్తీలో రాంకీ ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు తుపాను వలన తిరుపతి కేంద్రం తప్ప మిగతా రాష్ట్రవ్యాప్తంగా 9 కేంద్రాలలో అనూహ్య స్పందన లభించినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి.రామిరెడ్డి తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు గుంటూరులోని నగరంలో ఆంధ్ర ముస్లిం కళాశాలలో, నరసరావుపేట, మాచర్లలో, బాపట్లలో పరీక్ష నిర్వహిచారు. ఈనెల 13న పరీక్ష ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన 300 మంది మెరిట్ అభ్యర్థులకు గుంటూరు సమీపంలోని పెదపరిమిలో, రెసిడెన్షియల్ విధానంలో ప్రిలిమ్స్, ఫైనల్స్, ఫిజికల్ ఫిట్నెస్ అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. అదేవిధంగా మరొక 500 మందికి మెరిట్ ప్రాతిపదికన ఆన్లైన్లో స్టడీ మెటీరియల్‌తో పాటు నిపుణులతో శిక్షణ అందిస్తామని తెలియజేశారు. ఆంధ్ర ముస్లిం కళాశాల కరస్పాండెంట్ షేక్ సుభాని, ప్రిన్సిపాల్ షేక్ షహనాబ్ బేగం, రామ్‌కి ఫౌండేషన్ హెచ్‌ఆర్ మేనేజర్ సుమతి, రుద్ర పాల్గొన్నారు.

కుండపోతగా వర్షం

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాలపరిధిలో వర్షాలకు కాయలు దెబ్బతినే అవకాశం ఉందని, ప్రధానంగా రంగు మారే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎదుగుదల దశలో ఉంది. ఇపుడు వర్షాలు కురిస్తే పంట ఉరకెత్తి పోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అలాగే మెట్ట ప్రాంతంలో సాగుచేసిన కంది, మినుము, పెసర తో పాటు ఇతర పంటలుకూడా మరో రెండు వారాల్లో కోతలకి సిద్ధంగా ఉన్నతరుణంలో వర్షాలు కురవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు వర్షాలతో జగనన్న కాలనీల్లో ఇళ్లనిర్మాణం నిలిచిపోయింది. **రొంపిచర్ల :** మండలంలో శనివారం విస్తతంగా వర్షము కురిసింది. వాగులు, పంటకాలువలు, చెరువులు పొంగిపోర్లుతున్నాయి. మండలంలో మాచవరం, అన్నవరం, విప్పర్లపల్లి గ్రామాలలో ఓగేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ వర్షాలు ఇప్పటివరకు మెట్ట, మాగాణి పంటలపై ఎటువంటి ప్రభావంలేదని రైతులు అంటున్నారు. కొన్ని రోజులు వర్షాలు కురిస్తే కోత దశలో వరి పంట, మెట్ట పైర్లు అయిన మిర్చి, ప్రత్తి, మంచిశనగ పంటలు పూర్తిగా దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా మండలంలో మాచవరం, విప్పర్ల, వి.రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో కోతకోసి నూర్పిడి చేసిన వరి పంట తడవకుండా రైతులు పరదాపట్టలు కప్పారు.

పల్నాడు జిల్లాలో 160.0 మిల్లీమీటర్ల నమోదు

పల్నాడు జిల్లా: జిల్లావ్యాప్తంగా శనివారం 160.0 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మాచవరం, అమరావతి మండలాల్లో 10.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, గురజాల మండలంలో 9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. రెంటచింతల, బెల్లంకొండ మండలాల్లో 8.6 మిల్లీమీటర్లు నమోదు కాగా, బొల్లాపల్లి మండలం 7.6, పిడుగురాళ్ల 7.2, అచ్చంపేట మండలం 6.8, నరసరావుపేట 6.6, కారంపూడి, ముప్పాళ్ళ మండలాల్లో 6.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. నూజెండ్ల, ఈపూరు, చిలకలూరిపేట మండలాల్లో 5.4, నాదెండ్ల మండలం 5.2 రాజుపాలెం, వినుకొండ మండలాల్లో 4.8, క్రోసూరు, సత్తెనపల్లి మండలాల్లో 4.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, దుర్గి మండలంలో 3.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు. వెల్దుర్తి, మాచర్ల, ఎడ్లపాడు మండలాలో 3.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. పెద్దకూరపాడు, రొంపిచర్ల మండలాల్లో 3.0 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా నకరికల్లు మండలంలో 1.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు ప్రకటించారు.

మత్తులో యువత చిత్తు

జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వ హయంలో నిరుద్యోగ యువత మత్తుకు బానిసలయ్యారని గత ఏడాదిలో 571 మంది ఆత్మహత్యకు పాల్పడినట్టు జాతీయ నేర గణాంక బ్యూరో నివేదిక వెల్లడించిందని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యం ఎగుమతి చేస్తూ అన్నపూర్ణగా పేరొందిన రాష్ట్రం ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్‌కి నిలయంగా మారిందన్నారు. ఏపీలో డ్రగ్స్ దందాను 'స్మగ్లింగ్ ఇన్ ఇండియా' నివేదికలో కేంద్రం బట్టబయలు చేసిందన్నారు. 2021-22 ఏడాదిలో దేశంలో పట్టుబడిన డ్రగ్స్ పై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో మిగిలిన రాష్ట్రాల కంటే అత్యధికంగా ఏపీలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొందన్నారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ ,శేఖర్ బాబు,అధికార ప్రతినిదులు షేక్ షకూర్,తప్పెట్ల ప్రదీప్ చంద్ ,జిల్లా ప్రచార కార్యదర్శి సిహెచ్. నాగరాజు,గుంటూరు తూర్పు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎస్‌డి. జిలాని, రవి,కిరణ్ పాల్గున్నారు.

ప్రజాశక్తి
గుంటూరు, పల్నాడు 3
ఆదివారం 11 డిసెంబర్ 2022

నేరం ఎవరు చేసినా తప్పించుకోలేరు : పల్నాడు ఎస్పీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

నేరం చేసిన వారు ఎవరైనా పోలీసుల నుండి తప్పించుకోలేరని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు . ఆయన మాట్లాడుతూ ఇటీవల పట్టణంలోని నాగన్నకుంటలో చిరు వ్యాపారిఅయిన తును గుంట్ల నరసింహారావు ఇంటిలోఈ నెల 3వ తేదీన చోరీ జరి గింది అన్నారు .ఇంటిలో ఉన్న 32 సవర్ల బంగారం (సుమారు 10లక్షలు) విలువైన బంగారు ఆభరణాలు చోరీ కి గురయ్యాయన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ పోలీ సులు కేసును నమోదు చేసి డిఎస్పీ విజయభాస్కర్ రెడ్డి నేతృత్వంలో సీఐ శోభన్ బాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10 న నరస రావుపేట రోడ్డులోని కనకదుర్గమ్మ గుడి వద్ద అను మానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరపగా చోరీ చేసినట్లుగా వారు ఒప్పుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నేరస్తుల నుండి 90 గ్రాముల బంగారంతో పాటు రూ.10,500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొంత బంగారాన్ని నిందితులు నరసరావుపేటలోనీ మణిపురం ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన 170 గ్రాముల బంగారాన్ని స్వాధీన పరచుకోవాల్సి ఉం దన్నారు. అరెస్టు చేసిన వారిలో నాదెండ్ల మండలం సాతు లూరు గ్రామానికి చెందిన మన్నేపల్లి పవన్ కుమార్ , ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెం గ్రామా నికి చెందిన అన్నపు రెడ్డి మహేశ్వర రెడ్డి ఉన్నారు. వీరు నరస రావు పేటలో ఓ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నారు వీరు చేదు వ్యసనాలకుబానిసై దొంగతనాలకు పాల్పడ్డారు అన్నారు .వీరిలో పవన్ కుమార్ 2020 సంవత్సరం నుండి అనేక ప్రాంతాలలో దొంగతనం చేసినట్లుగా రికార్డులో ఉన్నాయన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పలువురు పోలీస్ సిబ్బందికి ఆయన నగదు రివార్డులను అందించారు సమావేశంలో ఎస్సై రఘుపతి , సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు ఆహార తనిఖీ విభాగానికి చెందిన ఇన్‌స్పెక్టర్ సుందర రామిరెడ్డి పట్టణంలో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొండారెడ్డి ఆసుపత్రి వద్ద వున్న శ్రీనివాస డ్రింక్స్ ఆండ్ ఫ్యాన్సీ దుకాణంలో ఓ వ్యక్తి బ్రిటానియా మిల్క్ బిస్కెట్ ప్యాకెట్ ను కొను గోలు చేశారు. ఆ బిస్కెట్ ప్యాకెట్‌పై తేదీ ముగిసిపోయి వుండటం గమనించి తమకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు ఆ షాపులో తనిఖీలు నిర్వహించగా తేదీ గడిచిన బిస్కెట్ ప్యాకెట్లు ఉన్నట్లు వివరించారు. ఈ మేరకు షాప్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు .

చోరీ ప్రాంతంలో వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం

భద్రుపాలెంలో చోరీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని భద్రుపాలెం గ్రామానికి చెందిన చీరాల బ్రహ్మేశ్వర రావు ఇంటిలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8వ తేదీన బ్రహ్మేశ్వరరావు కుటుంబ సభ్యులు విజయవాడలోని ఫంక్షన్ కు వెళ్లి 9వ తేదీ రాత్రి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. భయభ్రాంతులకు గురైన బ్రహ్మేశ్వరరావు,ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు పగలగొట్టి అందులోనే రూ.12 వేలు ,మూడు గ్రాముల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. అలాగే ,ఎల్ఈడి టీవీ, హోమ్ థియేటర్,ఇంటి పక్కనే ఉన్న చెట్లలో పడేశారు.ద్విచక్ర వాహనం చోరీ చేసేందుకు విఫలయత్నం చెంది వదిలేసి వెళ్ళిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై విప్పర్ల వెంకటరావు,క్లూస్ టీమ్ చోరి ప్రాంతాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్టు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఇటీవల మండలంలోని కుం దురువారిపాలెం గ్రామంలో బొక్కిసం వెంకటనారా యణ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో 1వ ముద్దాయి అయిన నార్నెపాడు గ్రామానికి చెందిన నేరెళ్ళ అరవింద్ ను శనివారం పోలీసులు జిబిసి కెనాల్ వద్ద గల నార్నెపాడు ఆటో పాయింట్ వద్ద అరెస్టు చేశారు.ఆ సమయంలో అతని వద్ద ఉన్న 32గ్రాముల బం గారం,13 వేల నగదును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశకి-నూజెండ్ల

మండలంలోని రవ్వవరం శ్రీ కొండ గురునాథ స్వామి కొండ సమీపంలో అడవిలో మేడికుంటకు వెళ్లే దారిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉండటంతో స్థానికులు గుర్తించారు. ఈ మేరకు సమాచారం ఇవ్వడంతో మృ తదేహాన్ని ఐనవోలు ఎస్సై జి.అనిల్‌కుమార్ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇదే కొండ ప్రాంతంలో రెండు మూడు సంఘటనలు జరిగిన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవు తున్నారు. పల్నాడు, ప్రకాశం జిల్లా మధ్యలో ఈ కొండ ఉండ టంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, కొండ గురునాథ టెంపుల్ కు సంబంధించి ఏర్పాటు చేసిన అన్న దాన సత్రంలో కూడా దొంగలు పడి మోటార్లు బీరువాలు కుర్చీలు ఎత్తుకెళ్తున్నారని, నిఘా ఉంచాల్సిన అవసరం ఎం తైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

జోరు వానలోనూ 'గడపగడపకు'

ప్రజాశక్తి-నరసరావుపేట

జోరువాన లోను 101వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం మండలంలోని రావిపాడు గ్రామం జమ్మి నగర్ ప్రాంతంలో పర్యటించారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు నెలకొన్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా కషి చేసేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు, జడ్పిటిసి పి చిట్టిబాబు,రావిపాడు గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'ఇదేమి ఖర్మ'

ప్రజాశక్తి-వినుకొండ

బొల్లాపల్లి మండలం పలుకూరు సీతారామపురం తండాల్లో శనివారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. మండల నాయకులు పెమసాని నాగేశ్వరరావు, గోవింద నాయకులతో కలిసి గ్రామ నాయకులు ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు.

బీసీల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు

ఒక పక్క బీసీల ప్రాణాలతో చెలగాటమాడుతూ మరో పక్క జయహెూ బీసీలంటూ డ్రామాలాడుతున్న వైసీపీకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని టీడీపీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు అన్నారు. మండలంలోని కొత్తలూరు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలో పోస్టర్లని ఆవిష్కరించి, ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గుంటూరు సాంబశివరావు మాటాడుతూ గడిచిన మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం పన్నుల రూపంలో పేద ప్రజలను పట్టి పీడిస్తుందని, నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించటంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

CHANGE OF NAME
I SHAIK FAKRUDDIN(Old Name), S/o:Shaik Basha, D.No 60-3-187, Kummari Bazar, Nandivelugu Road, Old Guntur, Guntur District-522001. AP., Have Changed My Name to SHAIK FAKRUDHIN, Here after my Name is known as
SHAIK FAKRUDHIN

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో అద్దంకి
ఐ.ఏ నెం:1062/2017
ఇన్
ఓ.ఎస్ నెం118/2008
బిట్వీన్:
పల్లపు అనంతలక్ష్మి మరియు ఇద్దరు
.....పిటిషనర్స్ /వాదులు
మరియు
పల్లపు కృష్ణమూర్తి మరియు ఏడుగురు
.... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
టు
1) పగడాల రేణుక (ఆర్4)
భర్త చిన్న అంజయ్య ప్లాట్ నెంబర్ 892,
కొండా వెంకటప్పయ్య కాలనీ, గుంటూరు టౌన్
మరియు గుంటూరు జిల్లా
పై నెంబర్ పిటిషన్ లో పిటిషన్ నోటీసులపై కోర్టు వారు నీకు ఎన్నిసార్లు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా పై పిటిషన్ నోటీసులు నీకు జారీ అగునట్లుగా కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసినారు. నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 16-12-2022వ తేదిన 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు గాని, నీ వకీలు గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలుసుకొనేది.
వాయిదా తేది :16-12-2022
అద్దంకి ఇట్లు
తేది 10-12-22 అడుసుమల్లి నాగార్జునరావు
పిటిషనర్/ వాది తరుపు న్యాయవాది

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి
చేకూరి జాజిబాబు, తండ్రి. రత్తయ్య డోర్ నెం.5-20 సిద్ధార్థ కాలనీ, అమరావతి గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా. నాయొక్క సర్వే నెంబరు 248 తాలూకు ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెంబర్ 6819/2011 జిరాక్స్ కోసం అమరావతి పట్టణం క్రోసూరు రోడ్ జిరాక్స్ సెంటర్ వద్దకు తీసుకొని పోవుచుండగా మార్గం మధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకి లేదా క్రింది తెలిపిన నెంబర్ కు తెలుపగలరు మనవి.
చేకూరి జాజిబాబు
సెల్: 9160678577

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS, GUNTUR
DISPUTE NO:64/2021
Between:
M/S Margadarsi Chit Fund Pvt.Ltd.,
Rep.by its Senior Manager,
Arundalpeta Branch, Guntur.
...DISPUTANT
AND
Mr.T.Prasanna Kumar & Other
...OPPONENTS
Opponent No:7
Turaka Nireekshana Kumar,
S/o Late Bhakthavatsalam, D.No.7-187,
Behind Main Road, Near Panchayati
Office, Murikipudi(PO),
Chilakaluripet(Mandal), Palnadu(DT).
Opponent No:8
Turaka Sudarsana Kumar,
S/o Late Bhakthavatsalam, D.No.7-187,
Behind Main Road, Near Panchayati
Office, Murikipudi(PO),
Chilakaluripet(Mandal), Palnadu(DT).
Opponent No:10
Turaka Bhakthavatsala Kumari,
D/o Late Bhakthavatsalam, D.No.7-187,
Behind Main Road, Near Panchayati
Office, Murikipudi (PO),
Chilakaluripet(Mandal), Palnadu(DT).
Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No. 7, 8 & 10 are not take the court notices from the Hon'ble Deputy Registrar of Chits,Guntur. Hence the Suit is posted to 13-12-2022 for appearence of you before the Deputy Registrar of Chits,Guntur at 2.00 PM by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the matter available.
(By the Order of the Hon'ble Deputy Registrar of Chits, Guntur)
Hearing Date:13-12-2022.
FOREMAN/SR.BRANCH MANAGER
M/S Margadarsi Chit Fund Pvt.Ltd.,
Arundalpeta Branch, Guntur.

భాషలపై పట్టు సాధించండి

'ఏ డే విత్ కలెక్టర్' లో విద్యార్థులతో శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు తెలుగు, ఆంగ్ల భాషలపై పట్టు సాధించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సూచించారు. శనివారం పల్నాడు కలెక్టరేట్ ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో శనివారం సాయంత్రం జరిగిన 'ఏ డే విత్ కలెక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పెట్టుకున్న లక్ష్యాలకు చేరుకోవాలంటే అన్ని విష యాలపై పట్టు సాధించి కృషి, పట్టుదలతో రాణించాలని తెలిపారు. తొలుత విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. చిన్నప్పటినుంచే విద్యార్థులు సమాజం పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవడం తో పాటు, విద్య లో నైపుణ్యం సాధించాలన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్న తంగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. గొప్పగా ఎదిగే లక్ష్యాలను పెట్టుకొన్నప్పుడే అన్ని రంగాల్లో యువత రాణించ డానికి వీలు కలుగు తుందన్నారు. విద్యార్థుల అభిరుచులు, ఇష్టాఇష్టాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, మంచి అలవాట్లు నేర్చుకోవడంతో పాటు మహనీయుల జీవిత చరిత్ర, ప్రముఖుల జీవన విధానం నిరంతరం తెలుసుకుంటూనే ఉండాలన్నారు. సామాజిక అంశాల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు గొప్పగా ఎదిగి, అన్ని రంగాలలో మంచి గుర్తింపు తీసుకు రావా లని కోరారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలకు, పుట్టిన ఊరి కి గొప్ప పేరు, కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో ఆయా మండ లాల ప్రభుత్వ గురుకుల, ఉన్నత పాఠశాలు, వసతి గృహలు, గిరి జన సంక్షేమ శాఖ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ, సెపక్ తక్రా పోటీలకు గురుకుల బాలికలు ఎంపిక

ప్రజాశక్తి -విజయపురిసౌత్

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు రాష్ట్రస్థాయి రగ్బీ, సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి. బాలకష్ణ అన్నారు, శనివారం పాఠశాలలో విద్యార్థినిలులకు అభినందన సమావేశం నిర్వహించారు, ఈ నెల 9న నందిగామలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు, అండర్-14 రగ్బి పోటీల్లో ఎం. హారిక,ఈ.లాస్య, మాధురి, అండర్-17 లో ఎం. పుష్పలత, సిహెచ్. మధులత, టి.లేయమ్మాలు గెలుపొందారు. అలాగే సెపక్ తక్రాలో ఎం. హారిక, అండర్ 17 లో టి. రజిత లు విజయం సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిను లను అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం, పి.ఈ.టి జయశ్రీ ,పి.డి మహబూబి, ఉపాధ్యాయులు చెంచులక్ష్మి, రాజ్యలక్ష్మి, పుష్పలత, అరుణకుమారి, నీలిమ, సునీత, లత, సరళ తదిరులు ఉన్నారు.

నష్టాలబాట..

- కూరగాయల రైతుల ఆవేదన
- పడిపోయిన బెండ, దొండ, కాకర దిగుబడి
- సరైన ధర దక్కడం లేదంటున్న రైతులు
- నాణ్యత లేదంటున్న కమీషన్ ఏజెంట్లు

ప్రజాశక్తి-నరసరావుపేట

అధిక వర్షాలు.. పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటలతో పాటు కూరగాయల రైతులను నష్టాల బాట పట్టించింది. కూర గాయల దిగుబడి తగ్గి పోయిందని, అపార నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పడుతున్న తీవ్ర వర్షాలు కూరగాయల దిగుబడిపై తీవ్ర ప్రభా వం చూపాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇక్కుర్రు, అల్లూరివారిపాలెం, పాలపాడు, ములకలూరు, ఉప్పల పాడు, అర్వపల్లి, పెట్లూరివారి పాలెం, అచ్చమ్మపాలెం, గుర వాయిపాలెం తదితర గ్రామాలలో బావులు, బోర్ల కింద విరి విగా రైతులు నిత్యం కూర గాయలు సాగు చేస్తుంటారు. ఇటీవల పెరిగిన వ్యవ సాయ, నిత్యావసర వస్తువుల ధరలతో కూర గాయలు సాగు చేస్తున్న రైతులు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఒక వైపు అధిక వర్షాలకు తోటలు దెబ్బ తింటుంటే మరో వైపు మార్కెట్లలో కమీషన్ ఏజెంట్లు నాణ్యత లేవంటూ బెండ, దొండ, కాకర వంటి కూరగాయల కిలో ధర రూ.10 నుండి రూ.15 కూడా దక్కనీయడం లేదని చెబుతున్నారు. బహి రంగ మార్కె ట్లలో కూర గాయలు ఏ రకం చూసి నా కిలో రూ.50 పైనే ధర పలుకు తోందని అందులో సగం ధర తమకు దక్కినా కొద్దిపాటి లాభం ఉంటుందని చెబుతున్నారు. కూరగాయల సాగు.. కుటుంబ ఆర్థిక అవసరాలు తీరుస్తాయని అను కుంటే వర్షాల కారణంగా నష్టాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దిగుబడులు పడిపోయాయి...

బెండ తోట సాగు చేపట్టాక 40 రోజుల అనంతరం ధర ఉన్నా లేకపోయినా రోజు మార్చి రోజు కోత కోయా ల్సి ఉంటుందని రొంపి చర్ల మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన రైతు పచ్చవ రమేష్ చెప్పారు. ధర లేమి నేపథ్యంలో కాయ కోయకపోతే తోట పనికి రాకుండా పోతుంది. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు తెగుళ్ల ఆశించి కాయ నాణ్యత కోల్పో యింది. కేజీ విత్తనాలు రూ. 6 వేలు పెట్టి నాలుగు కేజీలు కొనుగోలు చేసి, 80 సెంట్లలో బెండ సాగు చేపడితే రూ.45 వేలు వరకు పెట్టు బడు లయ్యాయి. అధిక వర్షాలకు పూత రాలిపోవడం, మొక్కలు ఎర్రగా మారి తోట దెబ్బతినడంతో భూమిని దున్నేసి మొక్క జొన్న సాగు చేసేందుకు సిద్ధం చేస్తున్నా.

సరైన ధర దక్కడం లేదు

ఎకరమున్నర పొలం కౌలుకు తీసుకొని కూర గాయల సాగు చేపట్టాను. అధిక వరా ్షలకు బెండ, సొర తోటలు నీట మునిగి పోగా, కాకర పందిరి పలు చోట్ల కూలిపోయింది. అధిక వర్షాలకు దిగుబడి తగ్గి పోయింది. మార్కెట్లలో సరైన ధర దక్కడం లేదు. నాణ్యత లేవంటూ కేజీ కాకర రూ.10 నుండి రూ.15కు మించి ఇవ్వడం లేదు. కోత కూలి రవాణా ఖర్చులకు కూడా రావడం లేదని నరసరావుపేట మండలం పాల పాడుకు చెందిన వెంకటేశ్వర్లు వాపోయారు.

ఉద్యాన పంటలుగా పరిగణించాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు

ఏ పంటలు సాగు చేసినా రైతులకు నష్టాలు కష్టాలు తప్పడం లేదు. నకిలీ విత్త నాలు, పురుగు మందుల తోనే కాకుండా దళారుల చేతిలో కూడా రైతులు మోసపోయి నష్టాల బారిన పడు తున్నారు. వ్యవసాయ రంగం రోజు రోజుకు సం క్షోభంలోకి కూరుకుపోతోంది. అకాల వర్షాలు, వాతావరణ పరిస్థితులు ఒక వైపు, దళారులు మరోవైపు రైతులను పీక్కుతింటున్నారు. పంట చేతికి వచ్చే సరికి ధర ఉండదు.. పెరిగిన కుటుంబ, ఇతర ఖర్చులతో రైతులు సాగుకు దూరం కాక ముందే వారికి చేయూతనివ్వాల్సిన అవసరం ఉంది. రైతు భరోసా కేంద్రాలలో కూరగాయల సాగుకు ముందుకు వచ్చే రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు 50 శాతం రాయితీపై ఇవ్వాలి. అన్ని రకాల కూరగాయల పంటలు ఉద్యాన శాఖలో చేర్చి ప్రోత్స హించాల్సిన అవసరం ఉంది.

వరి రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-బెల్లంకొండ

అకాల వర్షాలు రైతన్నను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు పడుతుండడంతో రైతులు ఆవేదన అంతా అంతా కాదు. ఈ సంవత్సర కాలంలో జూన్‌లో పత్తి సాగు చేసిన రైతులు వర్షాలు నట్టేట ముం చేశాయి. జూన్ మాసంలో ముదురుపత్తి పంట వేసిన రైతులకు అక్టోబర్‌లో 15 రోజుల పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి పూత, కాయ దశలో పంట పూర్తిగా నేల పాలయి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. బోలెడు పెట్టుబడి పెట్టి గంపెడ ఆశతో సాగు చేస్తే కర్షకులకు చివరికి కన్నీటిని మిగు లుస్తుంది. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు రైతులపై మరోమారు ప్రభావం చూపిస్తున్నాయి. ప్రస్తుతం బంగాళా ఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం చిరుజల్లుల నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి రైతులలో ఆందోళన మొదలైనది. వరి పంట కోసే సమయం ఉన్నందున రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. కొంత వరి పంట ఇప్పటికే కోసి ఉన్నందున, తడిసి ఎక్కడ ధాన్యం మొలకెత్తుతాయనని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరుకాలం శ్రమించి కష్టించి పండించిన పంట చేతికందేలోపే నేల పాలవుతుందేమోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. పెరిగిన పెట్టుబడుల సైతం లెక్కచేయకుండా సాగు చేస్తున్న రైతు కష్టం అప్పు తీరుద్దామను కున్న సమయంలో ఇలాంటి అల్ప పీడనాలు రావ డంపై రైతులు ఆవేదన చెందుతున్నారు.

సామాజిక తనిఖీలలో ఏపీవో నుంచి వివరాలు తెలుసుకుంటున్న పిడి జోసఫ్

ప్రజాశక్తి-నకరికల్లు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2020-2021,2021-2022,ల 13, 14 విడతల సామాజిక తనిఖీ ప్రజా వేదికను స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శని వారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పల్నా డు జిల్లా డ్వామా పీడీ జోసెఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సామాజిక తనిఖీలలో గ్రామాల వారీగా జరిగిన ఉపాధి హామీ పనుల యొక్క మస్టర్లను పరిశీలించారు. అనంతరం పిడి మాట్లాడుతూ నకరికల్లు మండలంలో సుమారు 1355 పనులకు గాను 16 కోట్ల 23 లక్షల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. కొన్ని గ్రామాలలో వేలిముద్రలు ,సంతకాలు, లేకుండానే మస్టర్ల వేసుకొని బిల్లు చెల్లించడం ఆయన దృష్టికి రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నకరికల్లు, కుంకులకుంట, చీమలమర్రి, గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా రూ.58, 507 ను రికవరీకి ఆదేశించారు. రీప్లాంటేషన్ లో పోయిన మొక్కలను వెంటనే నాటేలా చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సామాజిక తనిఖీలలో డివిఏ, విజయలక్ష్మి, అంబుడ్స్ మాన్, కే .బాబురావు, ఏపీడి రఘు, ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

నేడు సిఐటియు మండల మహాసభ

ప్రజాశక్తి-నరసరావుపేట

ఉద్యోగులు కార్మికులు తదితర రంగాలలో సామాన్య ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు అలుపెరగని పోరా టాలు చేస్తోందని సిఐటియు మండల కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ అన్నారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని సిఐ టియు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేం దుకు కార్మికులలో ఉద్యోగులలో చైతన్యం నింపేందుకు ఆది వారం సిఐటియు మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోటప్పకొండ రోడ్డులోని సిఐటియు కార్యాలయంలో జరగనున్న ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మహాసభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటూరు విజయ్ కుమార్, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవూరి మస్తాన్ రెడ్డి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ డి. శివకుమారి పాల్గొంటారని తెలిపారు.

మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

విద్యతోనే మానవహక్కుల పరిరక్షణ : కలెక్టర్

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజాస్వామ్యంలో మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా మహిళా, శిశు అభివద్ధి శాఖ, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్, చైల్డ్ రైట్స్ అడ్వకసీ, ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినం-2022, మహిళలు, బాలికలపై హింస నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రెటరీ రత్నకుమార్‌తో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అనేక చట్టాల వల్ల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు తగ్గాయని, కానీ సామాజికంగా వెనుకబడిన ప్రాంతాల్లోను, కులాల్లోను, బాలలు, మహిళలపై అక్కడక్కడ మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. విద్యావంతులైతేనే మానవ హక్కులపై పూర్తి అవగాహన కలిగి వాటిని పరిరక్షించుకోగల్గుతారని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రెటరీ రత్నకుమార్ మాట్లాడుతూ మానవ హక్కులు ఉల్లంఘనలు జరిగితే బాధితులు జాతీయ స్థాయిలో జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను, జిల్లా స్థాయిలో జిల్లా మానవ హక్కుల కోర్టులో ఫిర్యాదు చేయవచ్చన్నారు. వీటిని విచారించి ఉల్లంఘనలు జరిగినట్లు నిరూపణ అయితే నష్టపరిహారంతో కూడిన ఆదేశాలను కమిషన్ జారీ చేస్తుందన్నారు. జిల్లా న్యాయ సేవాదికార సంస్థనూ ఆశ్రయించవచ్చని, వారికి ఉచిత న్యాయసేవలతో పాటు కోర్టులో, కమిషన్‌లో ఫిర్యాదు దాఖలకు అవసరమైన మార్గనిర్దేశం, సహాకారం అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు అభివద్ధి శాఖ ప్రాజెక్టు డైరక్టర్ మనోరంజని, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్, స్టేప్ మేనేజరు రాధిక, చైల్డ్ రైట్స్ అడ్వకసీ డైరక్టర్ ఫ్రాన్సీస్, గుడ్ షఫర్డ్ కాన్వెంట్ డైరక్టర్ సిస్టర్ వినరసి, ప్రాజెక్టు డైరక్టర్ లతా, మహిళ, బాలల సంరక్షణ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

తాడికొండలో జెండా ఆవిష్కరించిన కంచుమాటి అజయ్‌కుమార్

కొలనుకొండలో జెండా ఆవిష్కరిస్తున్న కాట్రగడ్డ శివరామకృష్ణయ్య

13 నుండి కేరళ రాష్ట్రంలో ఎఐకెఎస్ మహాసభ

జయప్రదం చేయాలని ప్రచారం - జెండా ఆవిష్కరణలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్, తాడికొండ

డిసెంబర్ 13 నుండి 16 వరకు కేరళ రాష్ట్రంలోని త్రిచూర్‌లో జరుగనున్న ఎఐకెఎస్ జాతీయ మహాసభ జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్న శివశంకరరావు, కంచుమాటి అజయ్‌కుమార్ కోరారు. శనివారం తాడేపల్లి మండలం కొలనుకొండలో రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ శివరామకృష్ణయ్య ఎఐకెఎస్ జెండాను ఆవిష్కరించారు. తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద ఏఐకేఎస్ జెండాను కంచుమాటి అజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేసేందుకు పూనుకుందన్నారు కార్పొరేట్ వ్యవసాయం ప్రోత్సహించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకు వచ్చిందని, వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని దెబ్బ తీసే బి జె పీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేరళలో జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటలకు, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని , మద్దతు ధర చట్టబద్ధత చేయాలని అన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టి ప్రక్రియను ఎత్తివేయాలని , కేరళ తరహా లో రైతులకు రుణమాఫీ చేయాలని, విద్యుత్ చట్ట సంస్కరణలను నిలుపుదల చేయాలని జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. కొలనుకొండ జెండా ఆవిష్కరణలో రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ శివన్నారాయణ, నాగేశ్వరరావు, కే రమేష్, రైతులు పాల్గొన్నారు. తాడికొండ జెండా ఆవిష్కరణలో రైతు సంఘం కార్యదర్శి కనగాల పూర్ణచంద్రరావు, చింతల భాస్కరరావు, సాంబయ్య, పులి డేవిడ్, సంకురు రాజు,షేక్ జానీ రైతులు పాల్గొన్నారు. **గుంటూరు :** గుంటూరు రూరల్ మండలం జొన్నగడ్డ గ్రామంలో ఏఐకేఎస్ 35వ జాతీయ మహాసభల కేరళలో జరుగుతున్న సందర్భంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం నాయకులు ఇమ్మడి రామారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, బండి వీర శేఖర్, కే .వెంకటకష్ణారావు, బి. రాజారావు, ఎం. శివయ్య , జి. శ్రీనివాసరావు, ఇమ్మడి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కళ్లం ఇంజినీరింగ్ కాలేజికి మరో మూడేళ్లు ఎన్‌బిఎ గుర్తింపు

ప్రజాశక్తి-గుంటూరు

చౌడవరంలోని కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కాలేజికి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఆక్రిడిటేషన్(ఎన్‌బిఎ) మరో మూడేళ్లు కొనసాగించినట్లు డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్నత ప్రమాణాలు కలిగిన ఇంజినీరింగ్ కాలేజిలకే ఈ గుర్తింపు లభిస్తుందన్నారు. తమ కళాశాలకు అటానమస్ హోదాతోపాటు, నాక్-ఎ గ్రేడ్ గుర్తింపు ఉండటం చాలా సంతోషకరమని, భవిష్యత్‌లో డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి ఎదగటానికి కృషి చేస్తున్నామని కళాశాల ఛైర్మన్ కళ్ళం మోహన్‌రెడ్డి తెలిపారు. ఎన్‌బిఎ, అటానమస్, నాక్-ఎ గుర్తింపుతో ఉన్నత దేశీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందటానికి అవకాశం ఉంటుందని కళాశాల డీన్, ఉపాధి కల్పన విభాగం అధిపతి డాక్టర్ పిఎల్.మాధవరావు తెలిపారు.

యుటిఎఫ్ పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి

యుటిఎఫ్ పట్టణ నూతన కార్యవర్గం శనివారం మంగళగిరిలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జి వెంకటేశ్వరావు, ఆదినారాయణ రావు వ్యవహరించారు. యుటిఎఫ్ పట్టణ గౌరవ అధ్యక్షురాలుగా కే నిర్మల, అధ్యక్షుడిగా కే సైదా నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే రహమాన్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ గీతా కిరణ్, జే ఎన్ వి కిరణ్ కుమార్, కోశాధికారిగా కె వీర రాఘవులు ఎన్నికయ్యారు.

కెఎల్ వర్సిటీలో సాదియాకు ఘన సన్మానం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కె.ఎల్ విశ్వవిద్యా లయంలో బిఎ ఐఎఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ సాదియా అల్‌మాన్ కామన్వెల్త్ క్రీడలలో ప్రపంచ రికార్డును నెలకొల్పింది. గత నెల 24 నుండి ఈ నెల4వరకు న్యూజిల్యాండులోని బెర్మింగ్ హామ్‌లో జరిగిన కామన్వెల్త్ క్రీడలలో పాల్గొన్న సాదియా వరుసగా నాలుగు బంగారు పతకాలను సాధించింది. శనివారం సాదియాను కెఎల్ యూనివర్సిటీలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించి దేశానికి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రానున్న కాలంలో కెఎల్.విశ్వవిద్యాలయంలో క్రీడల అభివద్ధికి మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కేవలం చదువే కాదు క్రీడలు కూడా ప్రాముఖ్యమే అనే విషయాన్ని సాదియా తేటతెల్లం చేశారని అన్నారు. క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్.కె.హరికిషోర్ మాట్లాడుతూ పవర్ లిఫ్టర్ సాదియా అల్మస్ కామన్వెల్త్ జూనియర్ స్ట్రాంగ్ ఉమెన్ షీల్డును కూడా కైవసం చేసుకున్నారని తెలిపారు. మొదట స్కాడ్ గోల్డు, రెండవ సారి బెంచ్ గోల్డ్ , మూడవ విడతలో డెడ్ లిఫ్ట్ లను వరుసగా గెలవడం ప్రపంచంలోనే మొదటిసారని అయన పేర్కొన్నారు. సాదియాకు వర్సిటీ వ్యాయామ అధ్యాపకులు, ఆచార్యులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సాదియాను అభినందిస్తున్న వర్సిటీ విసి డాక్టర్ జి పార్థసారథి తదితరులు

రేపటితో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్

ఉత్పత్తి ధరలకే విక్రయాలు

టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహణ

ప్రజాశక్తి - గుంటూరు

దేశంలో మరియు రాష్ట్రములోని ప్రసిద్ధ చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకం గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరము పక్కన గల టి.టి.డి కళ్యాణ మండపంలో సోమవారంతో ముగియనున్నది. నవంబరు 29వ తేదీ ప్రారంభించిన రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శనలో రాష్ట్రములోని 26 జిల్లాలల్లో ప్రముఖ చేనేత ఉత్పత్తి వస్త్రాలు, ఇతర రాష్ట్రాలు తెలంగాణ, మధ్యప్రదేశ్, జమ్మూకాశ్మీర్, బీహార్, ఉత్తరప్రదేశ్ మరియు వెస్ట్ బెంగాల్ నుంచి ప్రముఖ చేనేత ఉత్పత్తులు 60 స్టాల్స్‌లో విక్రయాలకు ప్రదర్శించబడుతున్నది. వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకములు ఉదయము 10.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు నిర్వహించబడుతుందని, రాష్ట్రానికి చెందిన మంగళగిరి నిజాం బోర్డర్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, ఉప్పాడ జాందాని చీరలు, వెంకటగిరి, ధర్మవరం పట్టు చీరలు, చీరాల కుప్పడం చీరలు, సత్తెనపల్లి టవల్స్, బెడ్ షీట్స్, లుంగీలు, ఎమ్మిగనూరు బెడ్ షీట్స్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పోచంపల్లి ఇక్కత్ పట్టుచీరలు, కాటన్ చీరలు, గద్వాల పట్టు చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ కార్పెట్స్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన పూర్బా బర్ధమాన్ కాంత వర్క్ శారీస్, దుప్పటా, ఢాకా జాందాని శారీస్, తంగల్ శారీస్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన శ్రీనగర్ శాల్స్, కాశ్మీరి శారీస్, మధ్యప్రదేశ్ రాష్ట్రం చందేరి శారీ, బీహార్ రాష్ట్రం భాగల్పూర్ శారీస్, డ్రస్ మెటీరియల్స్ ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి, జెసి జి రాజకుమారి కోరారు.

పారిశుధ్య కార్మికుల పట్ల పరిహాసం తగదు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుధ్య కార్మికుల పట్ల పరిహాసం తగదని, నాలుగు నెలల జీతం చెల్లింపు అంటూ అధికారులు ప్రకటనలు చేసి కేవలం ఒక్క నెల జీతంతో సరిపెట్టడం పట్ల రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసింది. రాజధాని కార్మికుల చలో అసెంబ్లీ పిలుపుతో కార్మికుల జీతాలు విడుదల చేస్తున్నట్లుగా సీఆర్ డి ఎ అధికారులు ప్రకటన చేశారని, సుమిత్ ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం కార్మికుల అకౌంట్లో నాలుగు నెలలకు ఒక్క నెల జీతం జమ చేసి చేతులు దులుపు కున్నారని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, అధ్యక్ష, కార్యదర్శి చెరుకూరి సుశీల, రాచూరి వేణు మండిపడ్డారు. శనివారం తుళ్లూరులో ప్రకటన విడుదల చేశారు. ఒక్క నెల జీతంతో కార్మికులు అప్పులు కూడా తీర్చలేరన్నారు.సి ఆర్ డి ఎ కమిషనర్ నాలుగు నెలలకు జీతాలు చెల్లిస్తున్నామని చెబితే, ఏజెన్సీ నిర్వాహకులు ఒక నెల జీతం మాత్రమే చెల్లించటంలో అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. సిఆర్‌డిఎ అధికారుల ఆదేశాలను ఏజెన్సీ నిర్వాహకులు పట్టించుకోవడం లేదన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు .పెండింగ్ జీతాలు చెల్లించకపోతే ఏజెన్సీ ప్రతినిధుల ఇళ్ల వద్దే ధర్నా చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ మంత్రి ఆది మూలపు సురేష్ జోక్యం చేసుకొని రాజధాని పారిశుధ్య కార్మికులకు పని భద్రత కల్పించాలని, పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు జీతాలు చెల్లించకపోగా జనవరి నుంచి కార్మికులను తొలగించేందుకు ప్రభుత్వం, అధికారులు ఒక పథకం ప్రకారం చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొడతామన్నారు. ప్రభుత్వం తక్షణం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సచివాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపడతామన్నారు.

ఆరోగ్యమిత్రల సమావేశం వాయిదా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విజయవాడలోని రాఘవయ్య పార్కు వద్ద ఆదివారం జరగబోవు రాష్ట్ర స్థాయి ఆరోగ్య మిత్రల సమావేశం తుఫాన్ కారణంగా వాయిదా పడింది. ఈ మేరకు ఆరోగ్య మిత్ర దళిత, గిరిజన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి శనివారం తెలిపారు. తుఫాన్ కారణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ సమావేశం వాయిదా వేయడం జరిగిందని , ఈ విషయాన్ని ఆరోగ్యమిత్రలు గమనించాలని కోరారు. సమావేశానికి సంబంధించి తేదీ వారిగా నిర్వహించే ప్రక్రియను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

ఉప్పరపాలెంలో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి-యడ్లపాడు

మండలంలోని ఉప్పరపాలెంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని ఎల్ఈఎఫ్ చర్చిలో నిర్వహించిన ఈ వేడుకల్లో పాస్టర్ జాకబ్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా సండే స్కూల్ చిన్నారులు, క్రైస్తవ యూత్ ఆధ్యాత్మిక గీతాలకు నృత్యాలు చేశారు.

రైతులను నిర్లక్ష్యం చేస్తున్న వైసిపి: టిడిపి

ప్రజాశక్తి-నరసరావుపేట

దేశంలో రైతు ఆత్మహత్యలలో 3వ స్థానం, కౌలు రైతు ఆత్మహత్యలలో 2 వ స్థానం సాధించడంతో పాటు ఒక్కో కుటుంబానికి రుణ భారాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రజలకు రూ.2.46 లక్షలు చేసిన ఘనత వైసిపికే దక్కుతుందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుల్లారావు మాట్లాడుతూ వైసిపి మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో అధికారికంగా 1674 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతులు సామాన్య ప్రజలు యువత వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో 3 వేల మంది వరకు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ 7 లక్షలు ఇస్తామన్న వైసిపి హామీ విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ స్పందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పోర్లు దండాలు పెట్టినా టిడిపి గెలవదంటూ మంత్రి రజిని చేసిన వ్యాఖ్యలపై పుల్లారావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే రాజీనామా చేసి చిలకలూరి పేటలో ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నిచ్చి, మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని , ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు తెగుళ్లతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని బీసీ మంత్రులు నిలదీయాలన్నారు.బీసీలకు సబ్ ప్లాన్ నిధులు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరల స్థిరీకరణ నిధి ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేటు దందా

- అనధికారిక వెంచర్లలో అక్రమాలు
- వాగులు, పంట కాల్వలు, పైపులైన్లూ ..ఆక్రమణలు
- చోద్యం చూస్తున్న అధికారులు

వినుకొండకు తాగునీరు సరఫరా చేసే సింగర చెరువుకు పెరుమాళ్లపల్లి మేజర్ కాలువ నుండి వెలుతున్న పైపులైన్ ఆక్రమించి సిసి రోడ్డు నిర్మించిన చిత్రం

ప్రజాశక్తి - వినుకొండ

అనధికారిక వెంచర్లలో పంట కాలువలు, పైప్‌లైన్లు, వాగులు, కుంటలు, రోడ్లు, గుట్టలు, ప్రభుత్వ భూములు సైతం ఆక్రమణలకు గురవుతున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర అనుమతులు లేకుండా (ల్యాండ్ కన్వర్షన్) ఇష్టానుసారంగా ఇళ్ల ప్లాట్లుగా మార్చి అక్రమంగా విక్రయిస్తున్నారు. వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన రియల్టర్లు ఆ భూముల్లో ఉన్న పంట కాలవలను, తాగునీటి పైపులైన్లను పూడ్చి రోడ్లు ప్లాట్లు వేసేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమికి ల్యాండ్ కన్వర్షన్ అనుమతి సమగ్రంగా పొందినట్లయితే రెవెన్యూ అధికారులు సర్వే బందం భూమిని సందర్శించి సర్వే చేసి దానిలో వ్యవసాయానికి ఉపయోగపడే కాలువలు, కుంటలు, వాగులు, వంకలు, తాగునీటి పైప్ లైన్లు, గ్యాస్ పెట్రోలియం లాంటి పైపులైన్లు ప్రజా వినియోగాలను గుర్తించి వాటిని మినహాయిస్తూ మిగిలిన భూమికి సబ్ డివిజన్ చేస్తూ ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు ఇవ్వటం జరుగుతుంది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రక్రియ జరిగితే ఇలాంటి ఆక్రమణలు జరగవు. కానీ అధికారులు ఒత్తిళ్లకు లోనై రియల్టర్లతో కలిసి ప్రేక్షక పాత్ర వహించడంతో కాలువలు రోడ్లు పైపులైన్లు అన్నింటినీ కలుపుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అనధికారి వెంచర్లు వేస్తున్నారు.

వినుకొండ పట్టణానికి తాగునీరు సరఫరా చేసే సింగర్ చెరువు పైపులైను అనధికారిక వెంచర్లలో ఆక్రమణలకు గురై వాటిపై సిసి రోడ్లు వేశాయి. పెరుమల్లపల్లి మేజర్ నుండి చీల్పు మైనర్ కాలువ, వ్యవసాయ భూముల్లో పంట కాలువలు పూడ్చి ప్లాట్లుగా మార్చారు. స్థానిక వెల్లటూరు రోడ్డులోని నూతనంగా వేసిన రెండు అనధికారిక వెంచర్లలో సింగర చెరువు తాగునీటి పైప్ లైన్ ఆక్రమణకు గురై సిసి రోడ్లు నిర్మించారు.

వినుకొండ మండలంలోని తిమ్మాయపాలెం రెవిన్యూ పరిధిలోగల పట్టణ శివారు మార్కాపురం రోడ్డులో అక్రమంగా వెలసిన వెంచర్ నిర్వాహకులు ఏకంగా చీకటిగల పాలెం మేజర్ కాలువ నుండి వ్యవసాయ భూములకు సాగునీరు అందించే మైనర్ పంటకాల్వను ఆక్రమించి నిర్మాణం చేపట్టారు. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద మంజీరా వాటర్ ప్లాంట్ సమీపంలో ఉన్న వాగు ఆక్రమణకు గురి అయింది. అధికారికంగా వెంచర్ వేసిన నిర్వాహకులు వాగుపై వేసిన ఆర్ అండ్ బి రోడ్డు కల్వర్టును కూడా పూడ్చివేశారు. సమీపంలోని ఓ వెంచర్‌లో హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్ పైప్ లైన్ స్థలంలో కూడా రోడ్లు వేశారు. కారంపూడి రోడ్డులో వెలసిన అధికారిక వెంచర్లో హై టెన్షన్ విద్యుత్ లైన్ కింది భాగంలో ఉన్న భూమిని కలుపుకొని వెంచర్ వేసి ఇళ్ల ప్లాట్లుగా మార్చారు. వినుకొండ పక్కనుండి పెరుమళ్ళపల్లి మేజర్ కాల్వకట్ట మీదుగా వెళ్ళు జాల్లపాలెం రోడ్డులో ఇటీవల వెలసిన వెంచర్లలో ప్రభుత్వ భూములు ఉన్నట్లు సమాచారం. అక్రమ వెంచర్లు, ప్రభుత్వ భూములు పైపులైన్లు కాలువలు, వాగులు, వంకలు, కుంటలు, పంట కాలువలు అక్రములపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు నిద్ర వ్యవస్థను వీడి చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

హక్కులకు భంగం కలిగితే న్యాయస్థానాలను ఆశ్రయించండి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మాచర్ల మండల న్యాయ సేవ కమిటి ఆధ్వర్యంలో మాచర్ల మండలం చెంచు కాలనీలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న మాచర్ల ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ మధుబాబు మాట్లాడుతూ హక్కులు ఉన్నాయని, అవి విశ్వజనీయమైనవని, జీవించే హక్కు, పనిచేసుకునే హక్కు, గౌరవంగా బ్రతికే హక్కు, ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, వర్ణ విభేదాలు లేకుండా అందరికీ వర్తిస్తాయని చెప్పారు. ఎవరైనా ఇతరుల హక్కులకు భంగం కలిగించినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించి తమ హక్కులను కాపాడుకోవచ్చని చెప్పారు. అలాగే విద్యా హక్కు చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం గురించి వివరించారు. ప్రభుత్వ న్యాయవాది జి .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ప్రతి ఒక్కరూ రక్షించుకుంటూ,ప్రాథమిక బాధ్యతలను గుర్తించి ప్రవర్తించాలని సూచించారు. సదస్సులో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-రొంపిచర్ల

మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్‌నగర్ కు చెందిన గోదా రమేష్ కుమార్‌కు హ్యూమన్ నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డును విజయవాడలోని హోటల్ ఐలాపురంలో అందుకున్నారు. ది అమెరికన్ యూనివర్శిటీ ప్రతినిధి జోసఫ్ ఆన్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన స్వీకరించారు. రమేష్ కుమార్‌ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కులను పరిరక్షించటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈవిఎంలను ఉపయోగించి ఓటు హక్కును హరించి వేస్తున్నారని, దేశవ్యాప్తంగా ప్రజలకు అందుతున్న ఆహారంపై వివిధ సర్వేలు సర్వే 30 కోట్ల జనాభా మూడు పూటలా తిండిలేక అల్లాడిపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కులం, మతం, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగానున్న ప్రజలకు కనీసం విద్య,వైద్యం ఉచితంగా అందించే విధంగా కృషి చేయాలని, మానవ హక్కుల పరిరక్షణకు తమవంతు పోరాటం చేస్తామని అన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల ఇంటికి యుటిఎఫ్

- సిఎం హామీని నెరవేర్చకుంటే ఆందోళన ఉధృతం
- యుటి ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రతిపక్ష నేత హోదాలో అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ హామీని విస్మరించారని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అన్నారు. సిపిఎస్ రద్దు కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగుల ఇంటికి యుటిఎఫ్ అంటూ పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో శనివారం యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి సిపిఎస్ వలన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలిగే నష్టాలను గురించి వివరిస్తూ పాత పెన్షన్ విధానం సాధనకు పోరాటం చేయాల్సిన ఆవశ్యకతను తెలిపారు.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసే వరకు ఉద్యమం ఆగేది లేదని అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామంటున్న జిపిఎస్ విధానాన్ని ఎట్టి పరిస్థితులను ఒప్పుకోమని రాబోయే కాలంలో సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ సాధనకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. సిపిఎస్ రద్దుకు చేసే పోరాటంలో యుటిఎఫ్ తో కలిసివచ్చే సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామన్నారు. యుటిఎఫ్ చేసే పోరాటాలకు ప్రభుత్వం భయపడుతూ ఉపాధ్యాయులపై నిర్బంధాలకు పాల్పడుతుందన్నారు. యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయుల ఇంటికి వెళ్లి సిపిఎస్, జిపిఎస్ వలన కలిగే నష్టాలను వివరించారు. ఇప్పటికే రాజస్థాన్ చత్తీస్ గడ్ లలో ఓపిఎస్ అమలు చేశారని, తాజాగా హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో సిపిఎస్ రద్దు విధానాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కాంగ్రెస్ విజయం సాధించిందని గుర్తు చేశారు.

అదే విధంగా ఢిల్లీలో ఆప్ పార్టీ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో దేశవ్యాప్తంగా సిపిఎస్ రద్దును ఎన్నికల అస్త్రంగా ఉపయోగించబోతుందన్నారు. ఇతర రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ప్రవేశ పెడుతూ తీసుకుంటున్న ప్రస్తుతం తరుణంలో సిపిఎస్ రద్దు హామీ ఇచ్చిన వైసిపి మాట తప్పుతున్న నేపథ్యంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు.ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు కొరకు సిపిఎస్ రద్దు ఒకటే మార్గమని జిపిఎస్ వంటి ఏ ఇతర ప్రత్యామ్నాయ యుటిఎఫ్ ఒప్పుకోదని దీనికోసం జరిగే ఉద్యమంలో యుటిఎఫ్ వెంట కలిసి నడవాలని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు వివరించామని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి విజయ సారథి, ఉపాధ్యక్షులు ఎన్. సుందర్ రావు, ట్రెజరీ జె.వి నాయక్, కార్యదర్శులు ఎం మోహన్ రావు, ఏ భాగేశ్వరి దేవి, జిల్లా సిపిఎస్ కన్వీనర్ అరుణ్ కుమార్,యుటిఎఫ్ నరసరావుపేట మండల బాధ్యులు ఓ కోటేశ్వరరావు,కె వెంకటేశ్వర్లు, కళ్యాణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిపిఎస్ ఉద్యోగి ఇంటి వద్ద మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి- దుగ్గిరాల

అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలులో జాప్యాలు జరగకుండా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, ప్రభుత్వం రైతులకు భరోసా కలపించాలని వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తుఫాను ప్రభావం అని ధాన్యం ధరలు ఒక్కసారిగా ప్రైవేట్ వ్యాపారస్తులు తగ్గించటం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని వారు తెలిపారు. నిన్నటి వరకు రూ.1350 రూపాయలుగా ఉన్న ధాన్యం ధర ఒక్కరోజులోనే రూ.100 రూపాయలకు ధరలు పడిపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు నమ్మకం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వల్లభనేని సాంబశివరావు కోరారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ధాన్యం నెమ్ముతో సంబంధం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దుగ్గిరాలకు తూర్పు వైపున సబ్ స్టేషన్ లేకపోవడం వలన కొల్లిపర మండలం మున్నగి నుండి విద్యుత్ లైను తీసుకోవాల్సి వస్తుందని సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారని, ఇప్పుడు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని ఎద్దేవా చేశారు. మండల అధ్యక్ష కార్యదర్శి నడికుదురు యోగేశ్వరరావు మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలో 21 వేల మాగాని భూములు ఉండగా ఇంతవరకు రైతు భరోసా కేంద్రానికి ఒక్క గోతం కూడా రాలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు కొండూరు కోటయ్య, కమిటీ సభ్యులు అద్దంకి పాములు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న గ్రామ ప్రజలు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- ఫిరంగిపురం

స్థానిక మండలంలోని పొనుగుపాడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పూర్వ విద్యార్థులు,నరసరావుపేట ప్రముఖ వైద్యులు డాక్టర్ మర్రి పెద్దయ్య ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. గ్రామ ప్రజలకు , విద్యార్థులకు రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ క్యాంపు ప్రతి ఏడాది చిల్డ్రన్స్ డే రోజున నిర్వహిస్తామని వారు తెలిపారు. అనంతరం మండల సిఐటియు కార్యదర్శి షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్లకు గ్రామ పెద్దలు గుంటుపల్లి జగన్నాథం, కొంగర జగనాదం ,పాతూరి జగన్నాథం, పాతూరి సీతారామాంజనేయులు ,వంకాయలపాటి కోటి లింగయ్యలు సన్మానించారు. కార్యక్రమములో ప్రముఖ వైద్యులు డాక్టర్ మర్రి పెద్దయ్య, డాక్టర్ విజయ్ సాగర్, డాక్టర్ కె నాగేశ్వరరావు, డాక్టర్ మస్తాన్ షరీఫ్, డాక్టర్ బి సాయిరాం, డాక్టర్ బి ప్రశాంతి, డాక్టర్ హనుమంత్ కృష్ణమా నాయుడు, డాక్టర్ శివన్నారాయణ, డాక్టర్ శరణ్య, పూర్వ విద్యార్థుల సంఘం కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మండపం కమిటీ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ముగిసిన ఐఈఈఈ వింటర్ స్కూల్ తరగతులు

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈ నెల 5న ప్రారంభమైన 'ఐఈఈఈ సిగ్నల్ ప్రాసెసింగ్ సొసైటీ వింటర్ స్కూల్' తరగతులు శనివారం సాయంత్రం ముగిశాయి. యూనివర్సిటీ ఈసీఈ డిపార్ట్మెంట్ తరగతులను నిర్వహించింది. డాక్టర్ ధూళి సతీష్ కృష్ణ, ప్రొఫెసర్ జీజీ పర్యవేక్షణలో టెక్నాలజీ తరగతులు ఆసక్తికరంగా సాగాయి. యూనివర్సిటీ ప్రో వైస్‌చాన్సలర్ ఆచార్య డి. నారాయణరావు, యూనివర్సిటీ డీన్ డాక్టర్ బీవీ బాబులు 5న తరగతులను లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీకి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు పీహెచ్

ముగింపు కార్యక్రమంలో ఎస్ఆర్ఎం యూనివర్శిటీ విద్యార్థులు, అధ్యాపకులు

విద్యార్థులు కూడా తరగతులకు హాజరయ్యారు. డీప్ లెర్నింగ్, సిగ్నల్, ఇమేజ్ ప్రాసెసింగ్ టెక్నాలజీలకు సంబంధించిన ప్రాధాన్యతా తరగతులను నిర్వహించారు. ఐఐటీ ముంబయి, చెన్నైలతో పాటు దేశంలోని వివిధ ప్రతిష్టాత్మక యూనివర్సిటీలకు చెందిన రీసెర్చ్ నిపుణులు, ప్రొఫెసర్లు తరగతులకు హాజరై డీప్ లెర్నింగ్కు సంబంధించిన తరగతుల ద్వారా విలువైన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఈసీఈ విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించి నగదు బహుమతులను అందజేశారు. ప్రొఫెసర్ సమంత్రా దత్తౌ (ఐఐటీ ఢిల్లీ), ప్రొఫెసర్ గిరీష్ వర్మ (ఐఐటీ, హైదరాబాద్), ప్రొఫెసర్ వినీత్ బాల సుబ్రమణియన్ (ఐఐటీ, హైదరాబాద్) ప్రొఫెసర్ వినయ్ నంబూద్రి (యూనివర్సిటీ ఆఫ్ బాత్, ఇంగ్లండ్)లు దృశ్యమాధ్యమ పద్ధతిలో తరగతులకు హాజరై ఆధునిక టెక్నాలజీపై విద్యార్థులకు పలు సూచనలు అందించారు.

ఇస్త్రీ బండి అందజేత

ప్రజాశక్తి -మంగళగిరి

పట్నంలోని 32 వార్డు చెందిన ఆర్ నాగేశ్వరావుకు శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో నియోజవర్గ టిడిపి కార్యాలయంలో ఇస్త్రీ బండిని టిడిపి నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, భోగి

బండిని అందజేస్తున్న టిడిపి నాయకులు

వినోద్, గోశాల రాఘవలు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా

ప్రజాశక్తి-తెనాలి

అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే ఏ చర్యనూ ఉపేక్షించటంలేదు. పేకాట స్థావరాలు,కోడిపందాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటంపై నిత్యం నిఘా కొనసాగుతోంది. రూరల్ గ్రామాలపై పోలీసుల నిఘా, కేసుల నమోదు వివరాలిలా ఉన్నాయి.

తెనాలి రూరల్ పరిధిలో మొత్తం 18 గ్రామాలున్నాయి. వీటిలో పేకాట, కోడిపందాలు స్థావరాలకు కొన్ని గ్రామాలు పెట్టింది పేరు. ప్రధానంగా అంగలకుదురు, సంగంజాగర్లమూడి నిమ్మతోటులు పేకాటకు నిలయాలు. అలాగే నేలపాడు, గుడివాడ, సోమసుందరపాలెం నుంచి తెలప్రోలు వెళ్లే మార్గంలో పేకాట శిభిరాలున్నాయి. వీటికి తోడు మరికొన్ని కూడా. గతంలో వీటన్నింటిపైనా పోలీసులు దాడి చేయటం, కేసులు నమోదు చేయటం, జూదరులను హెచ్చరించటం జరిగింది. తదుపరి అటువైపు దృష్టి సారించకపోవటంతో పరిస్థితి మామూలే.. అయితే దాదాపు 45 రోజుల క్రితం రూరల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు మాత్రం అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు తొలి ప్రాధాన్యతనిచ్చారు. దీనిలో భాగంగా పేకాట, కోడిపందాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం

పోలీసులు అదుపులోకి తీసుకున్న జూదరులు (ఫైల్)

సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించే ప్రాంతాలను గుర్తించారు. వాటిపై నిత్యం దాడులు కొనసాగిస్తున్నారు. ఖాజీపేట డొంకలో కోడిపందాల స్థావరంపై దాడి చేశారు. పోలీసులు రాకతో వాహనాలను సైతం వదిలి జూదరులు పరార్ కాగా, వారి వాహనాలను స్వాదీనం చేసుకుని, వారి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. అలాగే సోమసుందరపాలెం-తెలప్రోలు రోడ్డులో పేకాట శిభిరంపై దాడి చేశారు. అంగలకుదురు, సంగం జాగర్లమూడి నిమ్మతోటల్లో పేకాట స్థావరాలపై దాడి చేశారు. కఠెవరం నుంచి ఎరుకలపూడి వెళ్లే మార్గంలో, అంగలకుదురులో జనావాసాల మద్య బహిరంగంగా మద్యం సేవిస్తున్న ప్రాంతాన్ని గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. కొందరికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అన్నింటినీ మించి గుడివాడ శివారు కాల్వ కట్టపై రహస్యంగా సాగుతున్న కోతముక్క శిభిరాన్ని గుర్తించారు. పక్కా ప్లాన్‌తో మూడు రోజుల క్రితం దాడి చేశారు. పోలీసులను చూసి ఇరువురు పారిపోగా, ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. రూ.1,01,460 నగదును, ఐదు బైక్‌లు, ఐదు మొబైల్స్‌ను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పట్టుబడిన వారి సమాచారంతో పారిపోయిన వారిని కూడా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అంతే కాకుండా గ్రామాల్లో గ్యార్మీ ఇతర సంబరాల్లో డిజే సౌండ్స్ నియంత్రించటం, ఏదైనా సందడి జరుగుతుందంటే అక్కడ నిఘా ఉంచి ఇతరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమం సజావుగా సాగేందుకు నిర్వాహకులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తున్నారు.

నిఘా నిరంతరంగా ఉంటుంది..ఉపేక్షించేదే లేదు

తెనాలి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు

అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేదే లేదు. ప్రస్తుతం పేకాట, కోడి పందాలు, బహిరంగంగా మద్యం సేవించే స్థావరాలపై నిఘా ఉంచాం. ఇప్పటికి దాదాపు 70 కేసులు పరిష్కరించగా, 100 కేసులు కూడా నమోదు చేశాం. ఒకసారి దాడి చేసి వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నిరంతరం నిఘా ఉంటుంది. ఇటీవల గుడివాడ శివార్లో కోతముక్క స్థావరాన్ని గుర్తించాం. ఎక్కడెక్కిడి నుంచో వచ్చి ఆడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు.పూర్తిస్థాయిలో రూపుమాపేందుకు కృషి చేస్తాం.

కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, ఎన్‌సిసి విద్యార్థులు

ప్రతి వ్యక్తీ తన హక్కులను కాపాడుకోవచ్చు

ప్రజాశక్తి-తెనాలి

న్యాయ చట్టాలతో ప్రతి వ్యక్తి తన హక్కులను కాపాడుకోవచ్చని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వేణుగోపాలరావు అన్నారు. శనివారం స్థానిక కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల్లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎం.వేణుగోపాలరావు, పలువురు పోలీసు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక సూత్రాలకు లోబడి ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించవచ్చన్నారు. ప్రతి మనిషికి పుట్టుకతోనే స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఉంటుందని, అది పరిమితికి మించితే ముప్పు కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పిఎల్‌వి యర్రంశెట్టి అనిల్‌కుమార్, న్యాయవాదులు ఎల్‌వి మహేశ్వరరావు, హరిదాసు గౌరీశంకర్, ఎన్‌సిసి ఆఫీసర్ సర్ధార్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

బిసిలకు 100 సీట్లు కేటాయించండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జనాభాలో 56 శాతం మంది బిసిలు ఉన్నారని వీరికి కనీసం 100 సీట్లు కేటాయించిన పార్టీనే తాము గుర్తిస్తామని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వర్గ పెత్తందారులు బడుగు బలహీన వర్గాల ప్రజల ఓట్లను దండుకొని వేలకోట్ల రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. 75 ఏళ్లుగా ఇప్పటివరకు అసెంబ్లీ మెట్లు చూడనటువంటి కులాలు 125కు పైబడి వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికలలో బిసి జనాభా తమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిసిలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ప్రకటించాలని నరసింహారావు డిమాండ్ చేశారు. వైసిపి ప్రతిపక్షంలో ఉండగా బిసిలకు 100 సీట్లు ఇస్తామని చెప్పిన వైసిపి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్మరించారని తెలిపారు.

23న కెఎల్‌యు 12వ స్నాతకోత్సవం

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఈ నెల కెఎల్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం జరుగుతుందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో 2021-2022 విద్యా సంవత్సరంలో పిహెచ్.డి, ఎంటెక్, బిటెక్ , ఎంబిఎ, ఎంసిఎ, బిబిఎ, బికామ్, బిహెచ్ఎం తదితర కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవంలో డిగ్రీలను ప్రధానం చేయబడతాయని తెలిపారు.12వ స్నాతకోత్సవంలో భాగంగా ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు 30 బంగారు పతకాలు, 29 రజత పతకాలు, నగదు పురస్కారాలు కూడా అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా భారత ప్రభుత్వం కార్యదర్శి డాక్టర్ఎస్. చంద్రశేఖర్, గౌరవ అతిథులుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు పండిట్ రవిశంకర్, ప్రముఖ సీని సంగీత దర్శకులు సాలూరు కోటేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ డెల్లాయిట్ కన్సల్టింగ్ (యుఎస్-ఇండియా) ముళ్లపూడి కామేష్ లు హాజరవనున్నట్లు ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ మాట్లాడుతూ కెఎల్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవంలో వ్యక్తిగతంగా ఒరిజినల్ డిగ్రీ (ఒ.డి.) పొందడానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన తర్వాత ఈ నెల 23 న ఉదయం 9.30 గంటలకు విశ్వవిద్యాలయంలోని స్నాతకోత్సవంలో హాజరు కావాలని సూచించారు.

'నాట్కో'లో త్రిడి డిజిటల్ మమ్మోగ్రఫీ మిషన్

రేపు ప్రారంభించనున్న మంత్రి రజనీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని నాట్కో క్యాన్సర్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిడి డిజిటల్ మమ్మోగ్రఫీ మెషీన్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని సోమవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. ప్రభావతి తెలిపారు. మహిళలలో రొమ్ము క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడంలో ఈ పరికరం ఉపయోగపడుతుందని ఆమె చెప్పారు. శనివారం తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు. జిల్లా నాట్కో క్యాన్సర్ సెంటర్ కోఆర్డినేటర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో అల్లెంజర్స్ కంపెనీ తయారు చేసిన రూ.కోటి విలువైన ఈ పరికరాన్ని అమృతలూరుకు చెందిన గడ్డిపాటి కస్తూరీ దేవి, రామమోహనరావు, శివరామకృష్ణల స్మృతితో వారి కుటుంబ సభ్యులు నాట్కో ట్రస్ట్ సంయుక్తంగా సమర్పించారని తెలిపారు. నాట్కో ట్రస్ట్ ఈ క్యాన్సర్ సెంటర్ నిర్వహణ బాధ్యతతో పాటు ఉచిత మందుల పంపిణీ చేయడమే కాకుండా రోగులకు ఆధునిక వైద్య పరికరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న ప్రభావతి

వివిఐటిలో హిట్ 2 హీరో, హీరోయిన్లు, విద్యార్థులతో కలిసి స్టెప్పులు వేస్తూ

వివిఐటిలో హిట్-2 సినిమా యూనిట్ సందడి

ప్రజాశక్తి-తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో హిట్ 2 సినిమా యూనిట్ శనివారం సందడి చేసింది. నాచురల్ స్టార్ నాని సమర్పణలో వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై శైలేష్ కొలను దర్శకత్వంలో అడవి శేషు, మీనాక్షి చౌదరి హీరో, హీరోయిన్లుగా తెరకెక్కిన హిట్ 2 ఈనెల రెండున విడుదలైన సంగతి తెలిసిందే. చిత్ర విజయోత్సవాన్ని యూనిట్ బృందం శనివారం వివిఐటీలో నిర్వహించింది. యూనిట్ రాకతో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులతో కలిసి హీరో, హీరోయిన్లు నృత్యం చేశారు. సెల్ఫీలు తీసుకున్నారు. ప్రిన్సిపాల్ వై. మల్లిఖార్జునరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో హీరో అడవి శేషు మాట్లాడుతూ క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ కథా నేపథ్యంలో విడుదలైన సినిమాకు విశేష స్పందన లభించిందన్నారు. తాను నటించిన దేశభక్తి సినిమా మేజర్‌పై కూడా విద్యార్థులతో ముచ్చటించారు. దర్శకులు శైలేష్ కొలను మాట్లాడుతూ చత్రం విజయం సంతోషాన్నిచ్చిందని, అన్ని వర్గాలకు సినిమా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో బోధన, భోదనేతర సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ, ముక్త్యాలరాజు చిత్రపటాలకు పూల మాలవేసి నివాళులర్పిస్తున్న గోపిరెడ్డి తదితరులు

మానవ నిర్మిత మహా కట్టడం నాగార్జున సాగర్

ఘనంగా శంకుస్థాపన దినోత్సవం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రపంచ ప్రఖ్యాత గాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగి శనివారం 67 వసంతాలు పూర్తిచేసుకుని 68 వసంతంలోనికి అడుగుపెడుతున్నట్లు జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు శ్రీరెడ్డి గోపిరెడ్డి అన్నారు. శనివారం విజయపురిసౌత్‌లో నాగార్జున సాగర్ శంకుస్థాపన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీరెడ్డి గోపిరెడ్డి మాట్లాడుతు ఆంధ్ర రాష్ట్ర అన్నపూర్ణగా బహుళార్థ సాధక ప్రాజెక్టుగా విరాజిల్లుతున్నట్టు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి వేలాదిమంది శ్రమజీవుల శ్రమశక్తి వందలాదిమంది ప్రాణాల అర్పణను మర్చిపోకుండా ప్రతి ఏడాది కార్యక్రమాన్ని జరుపుకోవడం హర్షణీయమన్నారు. దేశ తొలి ప్రధాని పండిట్ నెహ్రూ 1952 డిసెంబర్ 10న ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన గావించినట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సాగు, తాగునీరు, విద్యుత్తును అందిస్తున్న ఆధునిక దేవాలయంగా కొనియాడబడుతుందన్నారు. ముందుగా శంకుస్థాపన పిల్లర వద్ద, నెహ్రూ, ముక్యాల రాజా చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీ.ఈ మురళీధర్, జె.ఈ శివరామిరెడ్డి, బాబుమియా, వెంకట సుబ్బయ్య, లాంచ్ యూనిట్ మేనేజర్ భైరవ స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలకుటీర్‌లో ఘనంగా లలితకళా ఉత్సవం

పలువురు సాహితీవేత్తలకు పురస్కారం

సాహితీవేత్తలకు పురస్కారం ప్రదానం చేసిన డిఐజి త్రివిక్రమ వర్మ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక శ్యామలానగర్‌లోని వెంకటేశ్వరా బాలకుటీర్‌లో లలిత కళా ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన ప్రభావతి వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాహిత్య రచనలో కృషి చేస్తున్న పలువురు సాహితీవేత్తలకు పురస్కారాలు ప్రదానం చేశారు. బాలకుటీర్ అధ్యక్షులు పాలడుగు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి ప్రారంభ ఉపన్యాసం చేశారు. బాలసాహిత్య సృష్టికర్తలను ప్రోత్సహించటానికి 1994 నుండి ఇస్తున్న 'బాలసాహిత్య' పురస్కారాన్ని సమ్మెట ఉమాదేవికి అందజేశారు. సాహిత్య రంగంలో విశేష సేవ చేస్తున్న మహిళల కోసం 2013లో రూపొందించిన 'మాలతీ ప్రమదా సాహితీ పురస్కారం' ను డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మీదేవికి ప్రదానం చేశారు. బాలలోని సృజనాత్మకతను వెలికి తీయటానికి కొండేపూడి లావణ్య స్మృతిగా ఇస్తున్న 'ప్రతిభా పల్లవం' పురస్కారాన్ని పుచ్చా చిన్మయికి అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్‌కోస్టల్ జోన్ డిఐజి డాక్టర్ సిఎం త్రివిక్రమ వర్మ, వివిఐటి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిఎం సువర్ణవర్మ, వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తదితరులు హాజరై నగదు పురస్కారాలు, జ్ఞాపికలు అందచేసి, దుశ్శాలువాలతో సన్మానం నిర్వహించారు. అనంతరం భారతీయ సంస్కృతి కృషీవలుడు డాక్టర్ జాస్తి శివరామ కృష్ణను సత్కరించారు. ఈ సందర్భంగా డిఐజి త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని, అది మనతో ఉంటే మనకు మనమే బాస్ అని తెలిపారు. క్రమశిక్షణ మనతో ఉంటే విజయం మన వెంటే వస్తుందన్నారు. అలాగే ప్రతి రోజూ ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త రావెల సాంబశివరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వర్సిటీ అభివృద్ధిలో విద్యార్థి సంఘాల పాత్ర కీలకం

ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వికాస భవన్‌లో ఘనంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ప్రోగ్రెసివ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘాలు నాడు బలోపేతంగా ఉండేవని నేడు ఆ పరిస్థితి తగ్గుతూ వస్తుందని చెప్పారు. విద్యార్థి సంఘాలు బలోపేతం కావాల్సిన అవసరం గురించి వివరించారు. అప్పుడు మాత్రమే పాలకులు తెచ్చే విద్యా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టగలమని పేర్కొన్నారు. విద్యారంగానికి అనుకూల నిర్ణయాలు రావాలంటే సంఘాలు బలపడాలని చెప్పారు. యూనివర్సిటీ అభివృద్ధిలో విద్యార్థి సంఘాల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు సమాజంలో జరుగుతున్న మార్పుల పట్ల స్పందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కానీ విశ్వవిద్యాలయాలు అందుకు భిన్నంగా ఉండడం వల్ల సమస్యలపై కనీసం చర్చించే వారు కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. వర్సిటీలు అధ్యయన కేంద్రాలుగా, చర్చా వేదికలుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కన్వీనర్లు ఎస్ రామరాజు, ఆవుల వెంకటరావు, ఎస్ జగదీష్, కొండూరి వీరయ్య, ఎన్ భావన్నారాయణ, కాకుమాను నాగేశ్వరావు, పాశం వెంకటేశ్వర్లు, వి వెంకటేశ్వర్లు, లలిత, సైరా, నాగ శ్రీనివాస్ , భైరగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి క్యాడర్‌కు రాజకీయ ఉపాధి

7 వీక్షణం

నూతనంగా గృహ సారధులు (వైసిపి వాలంటీర్లు), సచివాలయాలకు ముగ్గురు కన్వీనర్లు నియమించేందుకు ఉమ్మడి జిల్లాలో కసరత్తు ప్రారంభం అయింది. టిడిపి ప్రభుత్వ హయంలో ప్రజలపై పెత్తనం చేసిన జన్మభూమి కమిటీల తరహాలోనే వైసిపి ప్రభుత్వం కూడా పేర్లు మార్చి ఈ తరహా నియామకాలకు సిద్ధపడింది. గతంలో జన్మభూమి కమిటీలపై వైఎస్ జగన్‌తో పాటు వైసిపి నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. టిడిపి ప్రభుత్వ హయంలో జిల్లా కలెక్టరు సిఫార్సు చేసినా పింఛన్లు అందకుండా జన్మభూమి కమిటీలు అడ్డుకున్నాయని జిల్లాలో పలువురు ఐఎఎస్‌లు వాపోయిన పరిస్థితులు ఉన్నాయి. ఇందువల్ల టిడిపికి రాజకీయంగా ఎక్కువగా నష్టం జరిగింది. వైసిపి పాలనలో ఇప్పటి వరకు ఉన్న పరిస్థితికి భిన్నంగా టిడిపి పాలనలో మాదిరిగానే కొత్తగా రాజకీయ వాలంటీర్లు, కన్వీనర్ల నియామకం ద్వారా గ్రామాల్లో అధికార యంత్రాంగానికి శిరోభారం పెరగనుంది. ఇప్పటి వరకు కొంత మందికి ఉన్న పథకాలను తొలగించడం, మరికొంత మంది కొత్త వారికి ఇవ్వాలని వత్తిడి చేసే అవకాశాలు ఉన్నాయని అధికారులు భయపడుతున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్లు, సచివాలయాల వ్యవస్థను అమలులోకి తీసుకువచ్చారు. ఈ వ్యవస్థపై ప్రతిపక్షపార్టీలు కొన్ని విమర్శలు చేసినా చాలా వరకు రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా గత మూడున్నర ఏళ్ల గా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి. సంక్షేమ పథకాలపై తమ ప్రమేయం లేకుండా అన్ని పథకాలు వాలంటీర్లు, సచివాలయాల ద్వారానే చేపట్టడంపై అధికార పార్టీలో వివిధ హోదాల్లో ఉన్ననాయకులు గత కొంత కాలంగా పార్టీ అగ్రనేతల వద్ద తమ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చారు. నేతల వత్తిడికి తలొగ్గిన సిఎం జగన్ రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలవాలంటే రాజకీయ ప్రాధాన్యత అవసరమేనని గుర్తించారు. ఇందులో భాగంగా ప్రతి 50 కుటుంబాలకు ఇద్దరు పార్టీ గహ సారథులు (పార్టీ వాలంటీర్లు) ను, ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు వాలంటీర్లును నియమించనున్నారు. వీరి నియామకం అంతా ఎమ్మెల్యేలు, ఆయా నియోజకవర్గాల్లోని కీలక నేతలు జాబితాల రూపకల్పనపై దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లాలో 14 లక్షల కుటుంబాలు ఉన్నాయి. దాదాపు 28 వేల మంది రాజకీయ వాలంటీర్లు నియమితులు కానున్నారు. వీరితో పాటు జిల్లాలో 1400 సచివాలయాలకు ఒక్కో సచివాలయానికి ముగ్గురు చొప్పున 4200 మంది కన్వీనర్లుగా నియమితులు కానున్నారు. ఇందులో భాగంగా ప్రతి 50 కుటుంబాలను ఒక క్లస్టరుగా తీసుకుంటారు. ప్రతి క్లస్టరుకు ఇద్దరు వైసిపి వాలంటీర్లు, వీరిలో ఒక మహిళ, ఒక పురుషుడు ఉంటారు. సచివాలయానికి ముగ్గురు చొప్పున నియమించే కన్వీనర్లు ముగ్గురు కాగా వీరిలో ఒక మహిళాఉండాలని నిర్ణయించారు.

ఒక వైపు ఎమ్మెల్యేలు గడపగడపకు తిరుగుతుండగా కొత్తగా నియమితులయ్యే వాలంటీర్లు, కన్వీనర్లు కూడా ఇదే కార్యక్రమంలో విడిగా పాల్గొంటారు. పోలింగ్ కేంద్రాల కమిటీలకు బలమైన నెట్ వర్కును ఏర్పాటులో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టారు. ఈనెల 20 లోగాఈ ప్రక్రియ మొత్తం పూర్తిచేసేందుకు జాబితాలను సిద్ధం చేస్తున్నారు.

(ఎవిడి శర్మ)